

5

**కవిత టిఆర్ఎస్ పార్టీకి చిక్కులు**


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
J V NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 3 సంచిక -16 శుక్రవారం 12 జూన్ 2026 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts




## ఒమన్ తీరంలో (జల్ వీర్‌పై అమెరికా దాడి

**మూడ్రోజుల్లో మూడు నౌకలపై క్షిపణులతో విధ్వంసం**

**అమెరికా దౌత్యవేత్తకు సమన్లు**

**వాణిజ్య నౌక లక్ష్యంగా జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన భారత విదేశాంగ శాఖ**

**మస్కట్ : జూన్ 11 (జర్నలిస్ట్ వార్త):**
ఒమన్ సమీపంలో భారత నౌక 'జల్ వీర్' పై దాడి జరిగింది. ఈ దాడిలో గల్లంతైన ముగ్గురు భారతీయులు మృతి చెందినట్టు అధికారులు ధ్రువీకరించారు. అయితే ఒమన్ సముద్ర మార్గంలో వెళ్తున్న భారత నౌకలపై మూడు రోజుల్లో మూడు దాడులు జరగడం గమనార్హం. **మిగతా 2లో...**

## రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు

**: మంత్రి పొంగులేటి**

**తొలి దశలో 125 తహసీల్దార్, 11 ఆర్డీవో కార్యాలయాలకు కొత్త భవనాలు నిర్మిస్తున్నట్టు పొంగులేటి వెల్లడి**

**దీని ద్వారా శిథిలావస్తలో ఉన్న భవనాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వెల్లడి**



**హైదరాబాద్, జూన్ 11 (జర్నలిస్ట్ వార్త):**
రాష్ట్రంలోని అన్ని ఆర్డీవో, తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలను నిర్మించనున్నట్లు తెలంగాణ రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ఈరోజు అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజలకు గౌరవప్రదమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. **మిగతా 2లో...**

# సమిష్టి కృషే కీలకం

## సహకార సమాఖ్యవాద స్ఫూర్తితో దేశాభివృద్ధి

**రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం మార్గదర్శకంగా ఉండాలి**

**:నితి ఆయోగ్ 11వ పాలక మండలి భేటీలో ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ జూన్ 11 (జర్నలిస్ట్ వార్త):**
రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం, చర్చలు, ఇచ్చిపుచ్చుకోవడం మార్గదర్శకంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. వికసిత్ భారత్ దార్శనికత దిశగా రాష్ట్రాలు తమ ఆలోచనలను పంచుకోవడానికి, కలిసి పనిచేయడానికి వీలు కల్పించే ఒక సహకార వేదికగా నిటి ఆయోగ్ కీలక పాత్ర పోషించగలదని తెలిపారు. గురువారం నాడిక్కడ రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రంలో ప్రధాని అధ్యక్షతన నిటి ఆయోగ్ 11వ పాలక మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు ఎ.రేవంత్‌రెడ్డి, ఎన్.చంద్రబాబు నాయుడుతో పాటు అన్ని రాష్ట్రాల సీఎంలు, కేంద్ర పాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లు, ఎక్స్-అఫీషియో సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులుగా కేంద్రమంత్రులు, **మిగతా 2లో...**








# కేంద్రం సహకరించాలి

**ప్రధాని మోడీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి**

**న్యూఢిల్లీ జూన్ 11 (జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ రాష్ట్రానికి కీలకమైన పలు మౌలిక వసతుల ప్రాజెక్టులపై కేంద్రం సహకారం అందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కోరారు. ఈ మేరకు గురువారం నాడిక్కడ ప్రధాని నరేంద్ర మోడీతో రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. సాగు, తాగునీటి అవసరాల దృష్ట్యా గోదావరి జలాలను సమర్థంగా వినియోగించుకునేలా మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలకు కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర భవిష్యత్తు అవసరాలకు గోదావరి జలాల వినియోగం అత్యంత ముఖ్యమని వివరించారు. **మిగతా 2లో...**



2లో.

## విద్యా వ్యవస్థలో లోపాలపై దేశవ్యాప్తంగా ఆందోళనలు

**ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నా.. పట్టించుకోని కేంద్రం**

**: ఏఐసీసీ సమావేశ నిర్ణయాలను వెల్లడించిన కెసి వేణుగోపాల్**

## నేటి నుంచి బడులు

**బ్యాగు, బూట్లు, యూనిఫాం ఆలస్యం**

**జులై తొలివారంలో తల్లికి వందనం**



2లో.

## ఎపి మద్యం కేసులో ఇడి దూకుడు

**రాజ్‌కసిరెడ్డిఅరెస్ట్ -పలుచోట్ల ఇడి ముమ్మర సోదాలు**

**హైదరాబాద్,జూన్ 11 (జర్నలిస్ట్ వార్త):**
ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) దూకుడు పెంచింది. ఏపీ మద్యం స్కామ్‌లో కీలక సూత్రధారి రాజ్‌కెసిరెడ్డిని ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. . హైదరాబాద్ ఫిలింనగర్‌లోని నివాసంలో కారుమూరిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. లిక్కర్ స్కామ్‌లో విచారణను వేగంతం చేసిన ఈడీ.. గురువారం ఉదయం హైదరాబాద్ నగరవ్యాప్తంగా పదిచోట్ల ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. ఇందులో భాగంగా ఈ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డిని అరెస్ట్ చేసి ఈడీ కార్యాలయానికి తరలించారు. లిక్కర్ స్కామ్‌కు సంబంధించి తెలుగు రాష్ట్రాల్లో మరోసారి ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు. **మిగతా 2లో...**



# విద్యాశాఖలో రూ.2 వేల కోట్ల కుంభకోణం

**గుజరాత్ కాంట్రాక్టర్లకులబ్ది చేకూరుస్తున్న ప్రభుత్వం**

**కాంట్రాక్టులు, కమీషన్ల కోసమేబడుల ప్రారంభం వాయిదా**

**నిధులు లేవంటూనేరూ.వంద కోట్లతో సీఎం గెస్ట్‌హౌస్**

**మీనాక్షి నామినేషన్ తిరస్కరణ వెనుక రేవంత్‌సన్నిహితుడి కుట్ర**

**:మీడియాతోచిట్‌చాట్‌లో మాజీమంత్రి హరీశ్‌రావు**



## తెలంగాణలో ఓటర్ల జాబితా సవరణపై రాజకీయ రగడ..

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఫైర్!**

**రాజకీయ లబ్ధి కోసం ఎస్ ఐ ఆర్ అంశాన్ని ఇతర పార్టీలు రాద్ధాంతం చేస్తున్నాయన్న రాంచందర్ రావు**

**ఓటర్లు తమ నియోజకవర్గాల్లోనే ఓటు వేసేలా చూడటమే దీని లక్ష్యమని వెల్లడి**

**తెలంగాణలో బీజేపీ ఒక బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోందని వ్యాఖ్యలు**



# సమిష్టి కృషే కీలకం

**మొదటిపేజీ తరువాయి**

నిటి ఆయోగ్ వైస్ చైర్మెన్, సభ్యులు, ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈఓ) పాల్గొన్నారు. '2047 కల్లా వికసిత్ భారత్ లక్ష్య సాధన కోసం అందరికీ సమ్మిళిత అభివృద్ధి ఫలాలు'ను ఈ సంవత్సరం ఇతివృత్తంగా ఎంపిక చేశారు.

దేశంలో ప్రతి ఒక్కరికీ నిర్దిష్ట, గణనీయమైన ఫలితాలను అందించడానికి అవలంభించాల్సిన విధానంపై పాలక మండలి సమావేశంలో చర్చించారు. అలాగే సమ్మిళిత మానవాభివృద్ధి ప్రాథమిక ప్రణాళిక పైనా చర్చలు జరిపారు. '

'1. మూలాధార మానవ పెట్టుబడి, రాబోయే కాలాన్ని దృష్టిలో పెట్టుకొని సన్నద్ధంగా ఉండే నైపుణ్యాలు. 2. ఉత్పాదక ఉపాధికల్పన, ఔత్సాహిక పారిశ్రామికత్వం, వికేంద్రీకరించిన అభివృద్ధి. 3. ఆరోగ్యం, పోషణ, సంక్షేమం. 4. అందరికీ సమాన అవకాశాలు, ఆత్మగౌరవం" వంటి నాలుగు ముఖ్యాంశాల ఆధారంగా చర్చలు నిర్వహించారు. ఈ సమావేశంలో దేశవ్యాప్తంగా ఔత్సాహిక పారిశ్రామికత్వాన్ని, నైపుణ్యాల సాధనను ప్రోత్సహించడంతో పాటు దీర్ఘకాలం పాటు మనుగడలో ఉండే ఉద్యోగావకాశాలను కల్పించడానికి ఏయే చర్యలు తీసుకోవాలన్నదాని గురించి కూడా చర్చించారు. పాలన, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ), భాగస్వామ్యాలు, డేటా ఆధారిత వ్యవస్థలు సహా ప్రధాన సహాయకారి అంశాలను వినియోగించుకుంటూ ఒక కార్యాచరణ నమూనాను రూపొందించడంపై దృష్టి సారించారు. సమ్మిళిత మానవ అభివృద్ధిపై జాతీయ దృష్టికోణానికి, రాష్ట్రాల దృష్టికోణాలకు మధ్య పొందికను సమకూర్చడంపై చర్చలు జరిపారు. ఫలితంగా సమాన, దీర్ఘకాలిక అభివృద్ధి దిశగా ఏకీకృత, సహకార ప్రధాన విధానాన్ని అమలు చేయడానికి మార్గం సుగమం అవుతుందని చర్చల్లో వివరించారు.

నిటి ఆయోగ్ పాలక మండలి 2025 డిసెంబరు 26 నుంచి 28 మధ్య నిర్వహించిన ముఖ్య కార్యదర్శుల 5వ జాతీయ సమావేశం సిఫారసులు "1. బాల్యంలో ముందస్తు విద్యాబోధన: పునాదిని వేయడం. 2. పాఠశాల విద్యాబోధన: మూలాధారంగా నిలిచే నిర్మాణం. 3. నైపుణ్యాలను నేర్పించడం: భవిష్యత్తు అవసరాల కోసం సన్నద్ధులై ఉండే శ్రమ శక్తి. 4. ఉన్నత విద్యాబోధన: జ్ఞానాధారిత ఆర్థికవ్యవస్థను ఏర్పాటు చేయడం. 5. క్రీడలు, పాఠ్యాంశేతర కార్యకలాపాలు: తరగతి గదులకు ఆవల సన్నాహక చర్యలు"పై కూడా ఈ సమావేశంలో చర్చించారు.

**సహకార సమాఖ్యవాద స్ఫూర్తితో దేశ అభివృద్ధి : మోడీ**

ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడు తూ.. అభివృద్ధి చెందిన దేశం అనే ఉమ్మడి లక్ష్యాన్ని సాకారం చేసుకోవడంలో కేంద్ర, రాష్ట్రాల సమిష్టి కృషి కీలక పాత్ర పోషిస్తుందని నొక్కి చెప్పారు. ప్రపంచం ప్రస్తుతం అనిశ్చితి, అస్థిరతతో కూడిన కాలం గుండా వెళ్తున్నప్పటికీ.. భారత్ ఆత్మవిశ్వాసంతో, దృఢ సంకల్పంతో తన వృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. సహకార సమాఖ్యవాద స్ఫూర్తితో, దేశ అభివృద్ధి ప్రయాణాన్ని వేగవంతం చేయడానికి మనం కలిసి పనిచేస్తున్నామని తెలిపారు. వృద్ధి, ఎగుమతులకు కొత్త అవకాశాలను సృష్టించేం దుకు భారత్ అనేక దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలపై సంతకాలు చేసిందని ఆయన నొక్కి చెప్పారు. ఈ ఒప్పందాలు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఒక ముఖ్యమైన అవకాశాన్ని అందిస్తున్నాయని తెలిపారు. దేశ జనాభా డివిడెండ్‌ను దేశం కోల్పోలేని ఒక చారిత్రాత్మక అవకాశంగా ప్రధాని మోడీ అభివర్ణించారు. నాణ్య మైన విద్య, డిమాండ్‌కు అనుగుణమైన నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలతో యువత కోసం సరైన వ్యవస్థను సృష్టించాలని ఆయన పిలుపునిచ్చారు. వికసిత్ భారత్ దార్శనికతకు మహిళా నేతృత్వంలోని అభివృద్ధి ఒక మూలస్తంభమని గుర్తించారు. వ్యవసాయం, స్టార్టప్‌ల నుంచి సైన్స్, ఆవిష్కరణల వరకు నారీ శక్తి వివిధ రంగాలలో తన వంతు కృషి చేస్తోందని చెప్పారు.

## విద్యాశాఖలోరూ.2 వేల కోట్ల కుంభకోణం

**చిట్‌చాట్‌లో మాజీమంత్రి హరీశ్‌రావు**



**హైదరాబాద్‌జూన్ 11 (జర్నలిస్ట్ వార్త):**
విద్యాశాఖలో గుజరాత్ కాంట్రాక్టర్ల పేరుతో రూ.రెండు వేల కోట్ల కుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి టి హరీశ్‌రావు విమర్శించారు. కాంట్రాక్టులు, కమీషన్ల కోసమే బడుల ప్రారంభాన్ని ఈనెల 12కు బదులుగా 15వ తేదీకి ప్రభుత్వం వాయిదా వేసిందన్నారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ ఏటా జూన్ 12న తెరుచుకోవాల్సిన స్కూళ్లను 15వ తేదీకి ఎందుకు వాయిదా వేశారని ప్రశ్నించారు. దీని వెనుక ఏకంగా రూ. రెండు వేల కోట్ల భారీ కుంభకోణం దాగి ఉందని చెప్పారు. కమీషన్ల కోసం కాంట్రాక్టులు సెట్ కాకపోవడం వల్లే బడుల ప్రారంభాన్ని ప్రభుత్వం వాయిదా వేసిందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో గురుకులాలు, ప్రభుత్వ బడుల్లో యూనిఫారాలను కుట్టే బాధ్యత చేనేత కార్మికులకు, షూ, బెల్టుల తయారీని దళిత కుటుంబాలు బతకాలని లిడ్ క్యాప్‌కు ఇచ్చామని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి వాటిని కేంద్రీకృతం చేసి, తెలంగాణ వాళ్ల పొట్టగొట్టి గుజరాత్ కాంట్రాక్టర్‌కు కట్టబెట్టారని అన్నారు. ఆ కాంట్రాక్టర్ నుంచి ఇంతవరకు బట్టలు రాలేదనీ. ఏడు లక్షల మంది గురుకుల విద్యార్థులకు ఇవ్వాల్సిన బ్యాగులు, యూనిఫారాలు, బెల్టులు, నోట్ పుస్తకాలు ఏవీ ఇంకా అందలేదని చెప్పారు.

విద్యాశాఖ మంత్రిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉండటం వల్లే విద్యావ్యవస్థ ఇంత అస్తవ్యస్తంగా మారిందన్నారు. సీఎం కనుసన్నల్లో గత టెండర్ల కంటే ఇప్పుడు రేట్లు డబుల్ చేసి మరీ టెండర్లు ఖరారు చేసి భారీ అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. చివరకు విద్యార్థులు తినే కోడిగుడ్డులో కూడా అవినీతి చేయడం దారుణమని అన్నారు. పేద పిల్లలు చదివే గురుకులాల్లో ఇలా కమీషన్లు కొడితే సమాజం క్షమించదని చెప్పారు. ప్రభుత్వ స్కూళ్లలో పిల్లల సంఖ్య దారుణంగా తగ్గిపోయిందని కేంద్ర ప్రభుత్వమే నివేదిక ఇస్తే దాన్ని కప్పిపుచ్చుకోవడానికి యూకేజీ అని రకరకాల కట్టుకథలు చెప్తున్నారని వివరించారు. ప్రభుత్వ బడుల్లో సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ అసలు అమలే కావడం లేదన్నారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పనులు చేసిన మహిళా సంఘాలకు, పేదలకు ఒక్కో నియోజకవర్గానికి రూ.నాలుగు కోట్ల చొప్పున బిల్లులు పెండింగ్ పెట్టారని చెప్పారు. బడుల్లో పనిచేసే స్కావెంజర్లకు సైతం నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వలేదని చెప్పారు. అప్పులు తేవడానికి ఈ ప్రభుత్వం దళారులను పెట్టుకున్నదని అన్నారు.

రూ.వందల కోట్ల కమీషన్లతో ముంబయికి చెందిన బ్రోకర్ విమానం కొనుక్కున్నారని వివరించారు. సచివాలయానికి వెళ్లని సీఎం రేవంత్‌రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను క్యాంపు కార్యాలయంగా మార్చుకున్నారని అన్నారు. ఇప్పుడు ఫ్యూచర్ సిటీలో మరో క్యాంపు కార్యాలయం కట్టుకుంటున్నారని వివరించారు. జూబ్లీహిల్స్‌లో ఆయన నివాసానికి కొద్ది దూరంలోనే ఏకంగా రూ.వంద కోట్లతో బోధి పెవిలియన్ పేరుతో విలాసవంతమైన గెస్ట్ హౌస్ కట్టుకుంటున్నారని విమర్శించారు. అర్ధరాత్రి పూట సతీసమేతంగా వెళ్లి అక్కడి పనులను, కుటుంబ సభ్యులతో సోఫాలను స్వయంగా పర్యవేక్షించారని అన్నారు. మొదట రూ.ఏడు కోట్లతో జీవో ఇచ్చి, ఇప్పుడు దాన్ని రూ.వంద కోట్లకు పెంచారని చెప్పారు. సీఎం విలాసాలకు క్యాంపు కార్యాలయాలు కడుతుంటే, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మంలో మూడో క్యాంపు కార్యాలయం నిర్మిస్తున్నారని వివరించారు.

# కేంద్రం సహకరించాలి

**మొదటిపేజీ తరువాయి**

హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్2 విస్తరణ ప్రతిపాదనలను ఆమోదించాలని కూడా ప్రధానికి సీఎం విజ్ఞప్తి చేశారు. ఫేజ్2లో ఏడు కారిడార్లలో 122.9 కిలోమీటర్ల మెట్రో విస్తరణకు రూ.38,595 కోట్ల ప్రతిపాదనలు సమర్పించినట్టు వివరించారు. ఈ ప్రాజెక్టును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్‌గా మంజూరు చేయాలని కోరారు.ట్రిపుల్ ఆర్ పనులకు ఆమోదం తెలపండి

హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్ పనులకు వెంటనే ఆమోదం తెలపాలని ముఖ్యమంత్రి కోరారు. ఉత్తర భాగంలో భూసేకరణ ఖర్చులో 50 శాతం వాటా భరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అంగీకరించిందని, ఎన్‌హెచ్‌ఏఐకి రూ.626 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. ఉత్తర భాగానికి సంబంధించి 90 శాతానికి పైగా భూసేకరణ పూర్తయిందని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ట్రిపుల్ ఆర్‌లో దక్షిణ భాగం నిర్మాణం కూడా అంతే కీలకమని ముఖ్యమంత్రి వివరించారు. చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు దక్షిణ కారిడార్ నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ చుట్టూ రవాణా వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని తెలిపారు. దక్షిణ భాగానికి సంబంధించిన అలైన్‌మెంట్ మ్యాపులు, హెచ్‌ఎండీఏ మాస్టర్ ప్లాన్ నోటిఫికేషన్లను ఇప్పటికే కేంద్ర రోడ్డు రవాణా శాఖకు అందించామని చెప్పారు. ఉత్తర, దక్షిణ కారిడార్లను ఒకేసారి ఆమోదించి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్అమరావతిబందర్ పోర్ట్ ఎక్స్‌ప్రెస్‌వేకు కేంద్రం అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరారు. హైదరాబాద్ నుంచి అమరావతి మీదుగా బందర్ పోర్టును కలిపే 12 లేన్ ఎక్స్‌ప్రెస్‌వే తెలంగాణకు వ్యూహాత్మకంగా ఉపయోగపడుతుందని చెప్పారు.

120 మీటర్ల రైట్ ఆఫ్ వే తో ప్రతిపాదించిన ఈ హైవే ద్వారా సముద్ర తీరం లేని తెలంగాణకు పోర్ట్ కనెక్టివిటీ లభిస్తుందని వివరించారు. ఫార్మా, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల ఎగుమతులకు ఇది కీలక మార్గంగా నిలుస్తుందని తెలిపారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ పనుల గురించి ప్రస్తావన వరంగల్ ఎయిర్‌పోర్ట్ పనులను ప్రారంభించాలన్న అంశాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రధానంగా ప్రస్తావించారు. ఇప్పటికే అవసరమైన భూసేకరణ పూర్తిచేసి ఎయిర్ పోర్ట్ అథారిటీకి అప్పగించామని తెలిపారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ పారిశ్రామిక, విద్యా, పర్యాటక రంగాలకు మరింత లబ్ధి చేకూరుతుందని అన్నారు. హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాలని కోరారు. ఐఐఎంకు అవసరమయ్యే 200 ఎకరాల స్థలం కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. తెలంగాణలో ఇప్పటికే ఐఐటీ, ఐఐఐటీ, నల్సార్, టీఐఎఫ్ఆర్ వంటి ప్రముఖ జాతీయ విద్యాసంస్థలున్నాయని, ఐఐఎం ఏర్పాటు చేస్తే నూతన విద్యావిధానం-2020 ఆశించిన లక్ష్యం కూడా నెరవేరుతుందని ప్రస్తావించారు.

# విద్యా వ్యవస్థలో లోపాలపై దేశవ్యాప్తంగా ఆందోళనలు

**ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నా.. పట్టించుకోని కేంద్రం**

**: ఏఐసీసీ సమావేశ నిర్ణయాలను వెల్లడించిన కెసి వేణుగోపాల్**



న్యూఢిల్లీ **జూన్ 11 (జర్నలిస్ట్ వార్త):**
దేశ సమస్యలు, విద్యావ్యవస్థలో లోపాలపై రానున్న రెండు, మూడు నెలలపాటు దేశవ్యాప్తంగా ఆందోళనలు, ప్రచారాలు నిర్వహిస్తామని కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ తెలిపారు. దేశంలో ప్రస్తుతం ఉన్న సమస్యలకు ప్రధాని మోడీ వెంటనే సమాధానం చెప్పాలని అన్నారు. మోడీ సర్కారు పాలనలో ప్రజలు, ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉన్నాయని ఆరోపించారు. గురువారం నాడిక్కడ ఇందిరా భవన్‌లో అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అధ్యక్షత ఏఐసీసీ సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై కాంగ్రెస్ అగ్రనేతలు చర్చించారు. మూడు గంటల పాటు సుదీర్ఘంగా ఈ భేటీ కొనసాగింది. ఈ సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కెసి వేణుగోపాల్ వివరాలను వెల్లడించారు. దేశవ్యాప్త ఆందోళనలు, ప్రచారాలకు సంబంధించి మూడు, నాలుగు రోజుల్లో కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. జాతీయస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామని వివరించారు. మధ్యప్రదేశ్, జార్ఖండ్‌లో పరిస్థితులు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా మారాయని విమర్శిం చారు. కోర్టు నోటీసు ఆధారంగా చేసుకుని ఎఫ్ఐఆర్ లేకపోయినా మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జార్ఖండ్‌లో బీజేపీ అభ్యర్థి నామినేషన్ పత్రాలు సరిగ్గా నింపకపోయినా ఆ నామినేషన్ అంగీకరించారని గుర్తు చేశారు.

## ఎపి మద్యం కేసులో ఇడి దూకుడు


**మొదటిపేజీ తరువాయి**

ఈ కేసులో కీలక సూత్రధారి రాజ్ కెసిరెడ్డి ఇళ్లతోపాటు మరో ఆరుగురి నిందితుల ఇళ్లలో గురువారం ఉదయం నుంచి తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి, ఆయన బంధువు నరసింహారెడ్డి ఇల్లు, కార్యాలయాల్లోనూ దాడులు కొనసాగుతున్నాయి. ఏపీ మద్యం కుంభకోణంలో రూ.వేల కోట్లు చేతులు మారాయన్న ఆరోపణలు ఉన్నాయి. హవాలా, మనీలాండరింగ్ ద్వారా నిధులు తరలించినట్లు ఈడీ గుర్తించింది. ఈ క్రమంలో నానక్‌రామ్‌గూడలోని నివాసంలో రాజ్‌కెసిరెడ్డిని ఈడీ అరెస్ట్ చేసింది. ఏపీలోని మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఇల్లు, కార్యాలయంలోనూ సోదాలు కొనసాగాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన రూ.వేల కోట్ల విలువైన మద్యం కుంభకోణంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ప్రాథమిక విచారణ జరిపిన ఈడీ అధికారులు.. మనీ లాండరింగ్ నిరోధక చట్టం(పీఎంఎల్‌ఏ) కింద అభియోగాలు మోపి, తాజాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు (ఈసీఐఆర్) నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కేసులో 33 మందిని నిందితులుగా చేర్చారు. వైకాపా ప్రభుత్వ పెద్దల తరఫున మద్యం కుంభకోణంలో అన్నీ తానై వ్యవహరించిన రాజ్ కెసిరెడ్డితో పాటు వైకాపా ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఆ పార్టీ మాజీ నేత విజయసాయిరెడ్డి, జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం సీఎంవో కార్యదర్శిగా పనిచేసిన విశ్రాంత ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, భారతి సిమెంట్స్ పూర్తికాలపు డైరెక్టర్ గోవిందప్ప బాలాజీలతో పాటు ఏపీఎస్‌బీసీఎల్ పూర్వపు ఎండీ డి.వాసుదేవరెడ్డి, ఏపీఎస్‌బీసీఎల్ ప్రత్యేకాధికారి సత్యప్రసాద్, ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ పూర్వపు డైరెక్టర్ సజ్జల శ్రీధర్‌రెడ్డి, మద్యం ముడుపుల వసూళ్లలో కీలకంగా వ్యవహరించిన రాజ్ కెసిరెడ్డి తోడల్లుడు ముప్పిడి అవినాష్‌రెడ్డి, వీరి అనుచరులు బూనేటి చాణక్య, టి.కిరణ్‌కుమార్‌రెడ్డి, సైఫ్ అహ్మద్‌తో పాటు మద్యం ముడుపుల సొత్తు రూటింగ్ కోసం వినియోగించిన పలు డొల్ల సంస్థల యాజమాన్యాలను నిందితులుగా ఈడీ చేర్చింది. దేశ చరిత్రలోనే ఇది అతిపెద్ద మద్యం కుంభకోణం కావటంతో పాటు సరఫరా కంపెనీలు, డిస్టిలరీల నుంచి వసూలు చేసిన దాదాపు రూ.3,200 కోట్ల ముడుపులను కల్పిత, ఊహాజనిత కంపెనీల ద్వారా వివిధ దశల్లో రూటింగ్ చేసి అంతిమ లబ్దిదారుకు చేర్చినట్లు ప్రాథమికంగా గుర్తించిన ఈడీ.. దర్యాప్తులో మూలాలను వెలికితీస్తోంది.

# నేటి నుంచి బడులు

**అమరావతి జూన్ 11 (జర్నలిస్ట్ వార్త):**
రాష్ట్రంలో వేసవి సెలవులు అనంతరం పాఠశాలలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 24 నుంచి బడులకు వేసవి సెలవులు ప్రారంభమైన విషయం తెలిసిందే. ప్రతియేటా బడులు ప్రారంభమయ్యే నాటికి సిద్ధమవుతుండగా, ఇప్పటి వరకు రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణ మండలి (ఎస్‌సిఇఆర్‌టి) అకడమిక్ క్యాలెండర్‌ను విడుదల చేయకపోవడం గమనార్హం. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లలో యూనిఫాం, బ్యాగు, బూట్లు అందించడం లేదు. పశ్చిమ దేశాల్లో నెలకొన్న యుద్ధం కారణంగా నెలరోజులు ఆలస్యంగా అందిస్తామని సమగ్రశిక్ష ఇప్పటికే వెల్లడించింది. కిట్‌లోని పాఠ్యాంశ పుస్తకాలు, నోట్ పుస్తకాలు, డిక్షనరీ వంటివి అందిస్తామని వెల్లడించింది. మెగా పిటిఎం నాటికి మిగిలిన వస్తువులను అందిస్తామని చెప్పింది. గతేడాది పాఠశాలలు ప్రారంభం రోజునే అమలు చేసిన తల్లికి వందనం కూడా ఈ ఏడాది ఆలస్యం కానుంది. ఈ పథకం అమలు చేసేందుకు నిధుల కొరత ఉందని అధికారులు చెబుతున్నారు. అవసరమైన నిధులను ఆర్థికశాఖ సమీకరించు కుంటోందని అంటున్నారు. జులై తొలివారంలో తల్లుల ఖాతాల్లో ఈ పథకం నిధులను విడుదల చేసే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు.

## ఒమన్ తీరంలో జల్ వీర్‌పై అమెరికా దాడి



**మొదటిపేజీ తరువాయి**

ఓ వైపు భారత నౌకలపై ఎలాంటి ఆంక్షలు లేవని ఇరాన్ అంటుంటే.. మరోపక్క భారత్ హార్ముజ్ మార్గంలో కాకుండా ఒమన్ సముద్ర తీరం నుంచి రాకపోకలు సాగిస్తోంది. అయితే భారత్ ను ఇరకాటంలో పెట్టడమే కాదు. ఇరాన్ పై బురదజల్లేలా అమెరికా దుష్ట పన్నాగం చేస్తుందన్న వాస్తవాన్ని ఎట్టకేలకు భారత్ గుర్తించింది.ఒమన్ తీరంలో వాణిజ్య నౌక 'జల్ వీర్'పై దాడి జరిగిన సమయంలో ఓడలో మొత్తం 28 మంది ప్రయాణిస్తుండగా, వారిలో 24 మంది భారతీయులు ఉన్నారు. ఈ దాడి తర్వాత ముగ్గురు భారతీయులు గల్లంతైనట్టు సమాచారం. కాగా మరో 21 మంది సురక్షితంగా ఉన్నట్టు ప్రకటించింది. అయితే గల్లంతైన ఆ ముగ్గురూ అమెరికా జరిపిన వైమానిక దాడిలో చనిపోయినట్టు నిర్ధారణ అయ్యింది. ఇరాన్ ఓడరేవులను దిగ్బంధించడానికి అమెరికా చేపట్టిన ఆపరేషన్‌లో భాగంగానే ఇది జరిగి ఉండవచ్చని బ్రిటిష్ సముద్ర భద్రతా సంస్థ ఎంబ్రాయర్ చెప్పినట్లు రాయిటర్స్ పేర్కొంది. దాడి జరిగితే ఓడ వెనుక భాగంలో కాకుండా, ముందు భాగంలో గుమిగూడాలని సిబ్బందిని గతంలోనే హెచ్చరించినట్టు తెలిపింది.

## రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు: మంత్రి పొంగులేటి

**మొదటిపేజీ తరువాయి**

తొలి దశలో భాగంగా 125 తహసీల్దార్, 11 ఆర్డీవో కార్యాలయాలకు ఒకే నమూనాలో కొత్త భవనాలను నిర్మించనున్నట్లు మంత్రి వెల్లడించారు. అద్దె ఇళ్లలో, శిథిలావస్థలో ఉన్న కార్యాలయాల సమస్యకు దీని ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు తుది డిజైన్లను ఖరారు చేస్తామని తెలిపారు. భవన నిర్మాణాల కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.మరోవైపు, ఓఆర్ఆర్ పరిధిలోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి ఆధునిక సమీకృత భవనాలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే గచ్చిబౌలి, మేడ్చల్, పటాన్‌చెరు, కోహెడలలో నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు.

గత ప్రభుత్వం ప్రణాళిక లేకుండా మండలాల పునర్విభజన చేసిందని విమర్శించిన మంత్రి, తాము కొత్త మండలాలకు అవసరమైన పోస్టులను భర్తీ చేసి పరిపాలనను బలోపేతం చేశామని వివరించారు. అలాగే, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను ముమ్మరం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## తెలంగాణలో ఓటర్ల జాబితా సవరణపై రాజకీయ రగడ.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఫైర్!

**జూన్ 11 (జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ ఐ ఆర్ ) ప్రక్రియ ఇప్పుడు రాజకీయ పార్టీల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. ఈ అంశంపై బీజేపీని విమర్శిస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే విపక్షాలు ఈ అంశాన్ని రాద్ధాంతం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. సిద్ధిపేట జిల్లా కుక్కునూరుపల్లి మండలం మత్పల్లిలో జరిగిన పార్టీ జిల్లా స్థాయి శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు.

గతంలో ఎస్ఐఆర్ ప్రక్రియ జరిగినప్పుడు బీజేపీ పూర్తి స్థాయిలో మద్దతు తెలిపిందని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు మాత్రం విపక్షాలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. "కేరళ, కర్ణాటక, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో ఈ ఓటర్ల జాబితా సవరణ జరుగుతోంది. దీని ప్రధాన ఉద్దేశం ఒక్కటే.. ఓటర్లు తమకు ఓటు హక్కు ఉన్న నియోజకవర్గాల్లోనే ఓటు వేసేలా చూడటం, పారదర్శకతను పెంచడం" అని ఆయన స్పష్టం చేశారు.తెలంగాణలో బీజేపీ ఒక బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోందని, అందుకే ప్రజలు తమను నమ్ముతున్నారని ఆయన అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం.. రెండూ రైతులను, విద్యార్థులను, ఉద్యోగులను వంచించాయని ఆరోపించారు.

# ధర్మసాగర్‌ను మింగేస్తున్న ఆక్రమణలు..!

**ఆక్రమణదారులదే రాజ్యం.. అధికారులదే మౌనం..! -డ్రైనేజీలపై దుకాణాలు.. రోడ్డుపైనే వ్యాపారాలు**

**ప్రజల ప్రాణాలతో చెలగాటమా..? -విఫలమైన గ్రామపంచాయతీ పాలకవర్గం.. ప్రశ్నిస్తున్న ప్రజలు**





**ధర్మసాగర్/హనుమకొండ బ్యూరో, జూన్ 11 (జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంగా, వేలాది మంది ప్రజల రాకపోకలకు కేంద్ర బిందువుగా ఉండాల్సిన ధర్మసాగర్ నేడు ఆక్రమణల అడ్డాగా మారిందనే విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ప్రజల సౌకర్యార్థం నిర్మించిన డ్రైనేజీలు, పాదచారుల కోసం వదిలిన స్థలాలు, రోడ్ల పక్కనున్న ఖాళీ ప్రదేశాలు ఒక్కొక్కటిగా వ్యాపారుల ఆక్రమణలకు గురవుతుండగా.. సంబంధిత అధికారులు, గ్రామపంచాయతీ పాలకవర్గం మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రధాన రహదారి పొడవునా దుకాణాల ముందు రేకుల షెడ్లు, భారీ ఫ్లెక్సీలు, ప్రకటన బోర్డులు, రోడ్డుపైనే పార్కింగ్‌లు ఏర్పాటు చేయడంతో ఇప్పటికే ఇరుకుగా ఉన్న రహదారి మరింత కుచించుకుపోయింది. ఒకవైపు వాహనాల రద్దీ.. మరోవైపు ఆక్రమణలు.. మధ్యలో ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది.

## డ్రైనేజీలు మాయం.. ప్రజాధనం వృథా

గ్రామపంచాయతీ లక్షలాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన డ్రైనేజీలు నేడు కనిపించకుండా పోతున్నాయి. డ్రైనేజీలపై శాశ్వత, తాత్కాలిక నిర్మాణాలు వెలుస్తుండగా.. వాటిపైనే దుకాణాల విస్తరణ సాగుతోంది. ఫలితంగా వర్షపు నీటి పారుదల వ్యవస్థ దెబ్బతింటూ భవిష్యత్తులో వరదలు, మురుగునీటి సమస్యలకు దారితీసే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఆక్రమణలను అడ్డుకోవాల్సిన గ్రామపంచాయతీ యంత్రాంగమే మౌనంగా ఉండడం పలు అనుమానాలకు




తావిస్తోంది. నిబంధనలు సామాన్యులకేనా..? ఆక్రమణదారులకు వర్తించవా..? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

## వేలేరు అభివృద్ధి.. ధర్మసాగర్ నిర్లక్ష్యం

కొత్తగా ఏర్పడిన వేలేరు మండల కేంద్రంలో విశాలమైన డబుల్ రోడ్లు, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి పనులు వేగంగా సాగుతుండగా.. దశాబ్దాల చరిత్ర కలిగిన ధర్మసాగర్ మాత్రం ఆక్రమణల ఊబిలో కూరుకుపోయిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రం అభివృద్ధిపై అధికారులకు, ప్రజాప్రతినిధులకు చిత్తశుద్ధి ఉందా లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## ప్రమాదం జరిగిన తర్వాతే స్పందిస్తారా..?

ప్రధాన రహదారి ఇరుకుగా మారడంతో అంబులెన్స్‌లు, అగ్నిమాపక వాహనాలు, అత్యవసర సేవల వాహనాలు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని స్థానికులు చెబుతున్నారు. రేపు ఏదైనా పెను ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్నిస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత హడావుడిగా చర్యలు తీసుకోవడం కంటే ఇప్పుడే అక్రమ నిర్మాణాలపై కొరడా ఝళిపించాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఎమ్మెల్యే జోక్యం చేసుకోవాల్సిన సమయం

మండల సమస్యలపై తరచూ స్పందించే ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. ధర్మసాగర్ ప్రధాన రహదారిని డబుల్ రోడ్డుగా విస్తరించడం, డ్రైనేజీలపై ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించడం, పాదచారులకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేయడం, రోడ్ల వెంట పచ్చదనం పెంపొందించడం వంటి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రజల ప్రశ్నలకు సమాధానం ఎవరు చెబుతారు..?


ధర్మసాగర్‌లో రోడ్లు, డ్రైనేజీలు, ప్రభుత్వ స్థలాలు క్రమంగా ఆక్రమణలకు గురవుతుంటే గ్రామపంచాయతీ పాలకవర్గం ఎందుకు మౌనంగా ఉంది..? అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు..? ప్రజా ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ఎవరిది..? అనే ప్రశ్నలు ఇప్పుడు మండల ప్రజల నుంచి గట్టిగా వినిపిస్తున్నాయి.

"ఆక్రమణదారులదే రాజ్యం... అధికారులదే మౌనం... ప్రజలదే బాధ!" అనే పరిస్థితి ధర్మసాగర్‌లో ఎంతకాలం కొనసాగుతుందో చూడాలి. ఇప్పటికైనా అధికారులు మేల్కొని ఆక్రమణలపై ఉక్కుపాదం మోపకపోతే భవిష్యత్తులో ధర్మసాగర్ పూర్తిగా ఆక్రమణల చెరలో చిక్కుకుపోయే ప్రమాదం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా జక్కంపూడి కృష్ణమూర్తి

**జయంతి వేడుకల్లో ఘన నివాళులు విగ్రహానికి పూలమాలలు వేసిన కుటుంబ సభ్యులు**








**తల్లాడ, /జూన్ 11 (జర్నలిస్ట్ వార్త):** ప్రజా సేవను జీవిత లక్ష్యంగా మలుచుకుని గ్రామాభివృద్ధి, రైతు సంక్షేమం కోసం నిరంతరం శ్రమించిన దివంగత నాయకుడు, మాజీ సొసైటీ చైర్మన్, మాజీ బిల్లుపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ జక్కంపూడి కృష్ణమూర్తి జయంతి వేడుకలు గురువారం ఆయన స్వగ్రామమైన బిల్లుపాడులో ఘనంగా నిర్వహించారు. గ్రామమంతా జయంతి వేడుకల సందడితో కళకళలాడగా, ఆయన సేవలను స్మరించుకుంటూ గ్రామస్తులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహానికి కుటుంబ సభ్యులు, అభిమానులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుమారులు జక్కంపూడి కిషోర్, జక్కంపూడి రాము ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి గ్రామస్తులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, యువకులు, మహిళలు హాజరై ఆయనపై ఉన్న అభిమానాన్ని చాటిచెప్పారు.

జక్కంపూడి కృష్ణమూర్తి తన పదవీకాలంలో గ్రామాభివృద్ధి, రైతుల సంక్షేమం, సామాజిక సేవల కోసం చేసిన కృషిని ఈ సందర్భంగా పలువురు నాయకులు, గ్రామ పెద్దలు గుర్తుచేసుకున్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలతో మమేకమై సేవా భావంతో పనిచేసిన ఆయన ఆశయాలను కొనసాగించడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు. జయంతి వేడుకలకు హాజరైన ప్రజలు జక్కంపూడి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, పెద్దలు ఆయన సేవలను స్మరించుకుంటూ భావోద్వేగంతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కృష్ణవేణి, వెంకటేశ్వరరావు, రామారావు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, వైరా మాజీ సొసైటీ చైర్మన్ దున్నేటి వీరారెడ్డి, పెడిమర్తి రవి, దీవెల కృష్ణయ్య, డాక్టర్ రామకృష్ణ, నరసింహారావు, జక్కంపూడి రమేష్, ఇంజన్ వెంకటయ్య, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తల్లాడలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలి

**వర్షాకాల వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు -బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పెరిక కిరణ్‌కుమార్ డిమాండ్**

**తల్లాడ, జూన్ 11 (జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంగా ఉన్న తల్లాడ పట్టణంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తక్షణమే కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ) ఏర్పాటు చేయాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పెరిక కిరణ్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు, అంటువ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని దాదాపు అన్ని మండల కేంద్రాల్లో సీహెచ్‌సీలు అందుబాటులో ఉన్నప్పటికీ, అధిక జనాభా కలిగిన తల్లాడ మండలం మాత్రం ఇప్పటికీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయికే పరిమితమైందని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులు, గర్భిణీలు, వృద్ధులు, వికలాంగులు, చిన్నారులు మెరుగైన వైద్య సేవల కోసం ఖమ్మం, సత్తుపల్లి వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. తల్లాడలో సీహెచ్‌సీ ఏర్పాటు చేస్తే 24 గంటల వైద్య సేవలు, ప్రసూతి సేవలు, శస్త్రచికిత్సలు, డయాగ్నస్టిక్ పరీక్షలు, అత్యవసర చికిత్సలు స్థానికంగానే అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు



ఆపరేషన్ థియేటర్, ప్రసూతి గది, నిపుణులైన వైద్యుల పర్యవేక్షణ వంటి సౌకర్యాలు కల్పించేందుకు ఇది ఎంతో దోహదపడుతుందని అన్నారు.

ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వెంటనే స్పందించి తల్లాడలో నూతన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ) ఏర్పాటు చేయాలని పెరిక కిరణ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా వైద్య సదుపాయాల విస్తరణ జరగాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.

# రైతులు, పేదలకు మెరుగైన సేవలు అందించాలి

**నూతన తహసీల్దార్ బావుసింగ్‌కు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకుల శుభాకాంక్షలు**




**ధర్మసాగర్/హనుమకొండ బ్యూరో, జూన్ 11 (జర్నలిస్ట్ వార్త):** ధర్మసాగర్ మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఇస్లావత్ బావుసింగ్‌ను ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్‌బ్యూరో సభ్యుడు బొడ్డు దయాకర్ మాదిగ ఆధ్వర్యంలో తహసీల్దార్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా బొడ్డు దయాకర్ మాదిగ మాట్లాడుతూ.. మండలంలోని రైతులు, పేదలు, సామాన్య ప్రజలకు తహసీల్దార్ కార్యాలయం ద్వారా సత్వర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శక పరిపాలన అందించాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని చూరగొని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. నూతన తహసీల్దార్ బావుసింగ్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మండల ఇన్‌చార్జి గంగారపు శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతిసాగర్ మాదిగ, జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జి మంద వర్ధన్ మాదిగ, జిల్లా నాయకుడు పొడిశెట్టి ప్రతాప్ మాదిగ, మండల ఉపాధ్యక్షుడు సింగారపు పవన్ మాదిగ, మండల నాయకుడు కొట్టే శివ మాదిగ, తాటికాయల గ్రామ గౌరవ అధ్యక్షుడు బొల్లెపాక నగేష్ మాదిగ, బొడ్డు క్రాంతి రణదేవ్ మాదిగ, బొడ్డు రాజు మాదిగ, చింత తిలక్ మాదిగ, పోలుమారి సూరిబాబు మాదిగ, డి. కార్తీక్ మాదిగ, దార కింగ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా జక్కంపూడి కృష్ణమూర్తి

**తండ్రి జయంతి వేడుకల్లో విగ్రహానికి పూలమాలలు వేసిన కుటుంబ సభ్యులు**



**తల్లాడ,/ జూన్ 11 (జర్నలిస్ట్ వార్త):** ప్రజా సేవనే పరమావధిగా భావించి గ్రామాభివృద్ధికి విశేష కృషి చేసిన దివంగత నాయకుడు, మాజీ సొసైటీ చైర్మన్, మాజీ బిల్లుపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ జక్కంపూడి కృష్ణమూర్తి జయంతి వేడుకలు గురువారం ఆయన స్వగ్రామమైన బిల్లుపాడులో ఘనంగా నిర్వహించారు. గ్రామమంతా జయంతి వేడుకల సందడితో కళకళలాడింది. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహానికి కుటుంబ సభ్యులు, అభిమానులు, నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన కుమారులు జక్కంపూడి కిషోర్, జక్కంపూడి రాము ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి గ్రామస్తులకు స్వీట్లు పంపిణీ చేశారు. ప్రజల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరయ్యారు. జక్కంపూడి కృష్ణమూర్తి గ్రామాభివృద్ధి, రైతు సంక్షేమం, సామాజిక సేవల కోసం చేసిన కృషిని ఈ సందర్భంగా పలువురు స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. గ్రామ ప్రజలతో ఎల్లప్పుడూ మమేకమై ఉండే నాయకుడిగా ఆయన అందరి మన్ననలు పొందారని గుర్తు చేశారు. జయంతి వేడుకలకు హాజరైన యువకులు, మహిళలు, అభిమానులు జక్కంపూడి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, పెద్దలు ఆయన సేవలను గుర్తుచేసుకుంటూ నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచులు కృష్ణవేణి, వెంకటేశ్వరరావు, రామారావు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, వైరా మాజీ సొసైటీ చైర్మన్ దున్నేటి వీరారెడ్డి, పెడిమర్తి రవి, దీవెల కృష్ణయ్య, డాక్టర్ రామకృష్ణ, నరసింహారావు, జక్కంపూడి రమేష్, ఇంజన్ వెంకటయ్య, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. :::

# ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ కార్యదర్శిగా వజినేపల్లి చక్రవర్తి

**నియామక పత్రం అందజేసిన రాష్ట్ర నాయకులు**



**వైరా,/ జూన్ 11 (జర్నలిస్ట్ వార్త):** వైరా మున్సిపాలిటీ 5వ వార్డుకు చెందిన సామాజిక కార్యకర్త వజినేపల్లి చక్రవర్తి (చక్రధర్ రావు) తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వనమా విశ్వేశ్వరరావు, నాయకులు నూకల వాసుతో కలిసి చక్రవర్తికి నియామక పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా వజినేపల్లి చక్రవర్తి మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించిన ఆర్యవైశ్య మహాసభ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్య సమాజ అభివృద్ధి, సంక్షేమం, ఐక్యత కోసం మరింత చురుకుగా పనిచేస్తూ సంఘ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. సమాజ సేవా కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ వస్తున్న చక్రవర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వనమా విశ్వేశ్వరరావుకు అత్యంత సన్నిహితుడిగా ఉండటంతో పాటు ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ మంచి గుర్తింపు పొందారు. ఆయనకు రాష్ట్ర స్థాయి బాధ్యతలు దక్కడం వైరా ప్రాంత ఆర్యవైశ్యుల్లో ఆనందాన్ని నింపింది. నియామకంపై హర్షం వజినేపల్లి చక్రవర్తి నియామకంపై వైరా పట్టణానికి చెందిన మిట్టపల్లి సత్యంబాబు, నూకల ప్రసాద్, మిట్టపల్లి కిరణ్, సందీప్, యంగ్రపుడి శంకర్, మిట్టపల్లి విజయ్, కొల్లా రాంబాబు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్య సమాజ అభ్యున్నతికి ఆయన సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర స్థాయి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి సంఘానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

## చిన్నారిని ఆశీర్వదించిన సర్పంచ్ భూక్యా కాళోజీ



**తల్లాడ, జూన్ 11 (జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం తెలగవరం గ్రామానికి చెందిన గొల్లమందల రవీంద్రబాబుసుగుణ దంపతుల ముద్దుల కుమారుడు వేర్లిన్ (లక్కీ) అన్నప్రాసన వేడుక గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలగవరం గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు భూక్యా కాళోజీ చిన్నారిని ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారి వేర్లిన్ ఆరోగ్యంగా, ఆయురారోగ్యాలతో ఎదిగి కుటుంబానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో అన్నప్రాసన వేడుక ఆనందోత్సాహాల మధ్య జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నరసింహారావు, నాగబాబు, బద్దు, యేసు, నరేష్, యేసుదాసు, మస్తాన్, ప్రకాశ్‌రావు, నరసింహారావు, అప్పారావు, వారాల అజయ్ తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులు విచ్చేసిన అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు.

## దశ దిన కర్మలో పాల్గొన్న బయ్యారం సర్పంచ్.


### -గుగులోత్ శాంతి కిషన్ నాయక్.



**బయ్యారం/,జూన్ 11.(జర్నలిస్ట్ వార్త)** బయ్యారం గ్రామపంచాయతీ 7వ వార్డు సభ్యురాలు ఎట్టి సరీత తండ్రి బచ్చలి వెంకన్న దశ దిన కర్మల్లో సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్,ఉపసర్పంచ్ ఎనుగుల ఉమా,గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొని వెంకన్న చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి పెద్దినేని వెంకటేశ్వరరావు,బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి,వార్డు సభ్యులు పెద్దినేని శాంత,శీలం సరోజన,బట్టు ఉమాదేవి,బానోత్ సునీత,నందగిరి భద్రయ్య,తాటి జనార్ధన్,కంకటి నారాయణ,పులి మల్లయ్య,ఆకునూరి సూర్యనారాయణ,నందిపాటి బవాణి,కంకటి నారాయణ,తుపాకుల సతీష్,నిమ్మల సోమిరెడ్డి,పందిరి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట గ్రంధాలయాన్ని అభివృద్ధి చెయ్యాలని చైర్మన్ కు వినతి.

### -సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్.





**బయ్యారం/,జూన్ 11.(జర్నలిస్ట్ వార్త)** బయ్యారం మండలం కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ గురువారం మహబూబాబాద్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డిని జిల్లా గ్రంధాలయ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి గంధంపల్లి,కొత్తపేట పంచాయతీలో నిరుపయోగంగా ఉన్న గ్రంధాలయాన్ని అభివృద్ధి చేసి ఈ ప్రాంత యువతీ,యువకులకు ఉపయోగపడేలా పాత భవనాన్ని అభివృద్ధి చేసి అందులో పుస్తకాలను అందుబాటులోకి తెచ్చి గ్రంధాలయాల ఆధునికీకరణ,పుస్తకాల కొరత తీర్చడం మౌలిక వసతుల కల్పించి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే ఈ ప్రాంత యువకులకు సహకరించాలని కోరారు. అనంతరం గ్రంధాలయ చైర్మన్ ని శాలువాతో సర్పంచ్ ప్రవీణ్ నాయక్ ఘనంగా సన్మానించారు.సర్పంచ్ వెంట వార్డు సభ్యులు భూక్య శ్రీనివాస్,సాల్కు కిషన్,నాగమ్మ మదన్,రాందాస్,బలుసు రాము తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### - వర్ధన్నపేట హెచ్ఎం నాగబెల్లి రవీందర్



**వర్ధన్నపేట/జూన్ 11 (జర్నలిస్ట్ వార్త):**
ప్రభుత్వ పాఠశాలల్లోనే కార్పొరేట్‌కు దీటుగా నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్య అందుతుందని వర్ధన్నపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగబెల్లి రవీందర్ అన్నారు. గురువారం బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయ బృందంతో కలిసి ఆయన పట్టణ కేంద్రంలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని కోరారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో డిజిటల్ బోధన అందిస్తున్నామని, తల్లిదండ్రులు ప్రైవేట్ మోజులో పడి అప్పులపాలు కావద్దని హితవు పలికారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత యూనిఫాం, పుస్తకాలు, మధ్యాహ్న భోజనంతో పాటు ప్రాథమిక స్థాయి నుంచే ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సాంకేతిక పద్ధతిలో బోధనకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బ్యాల బేట్రిస్, రాజకుమారి, అనిత, శ్రీనివాస్, సురేష్, సుమన్ పాల్గొన్నారు.

# మూతపడే దశలో బడి..

## భుజాన వేసుకున్న ముప్పారం సర్పంచ్ గుంటిపల్లి రేణుక

**ప్రభుత్వ పాఠశాలకు పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యం**
**ఇంటింటికీ తిరిగి తల్లిదండ్రుల్లో చైతన్యం..**
**ఇప్పటికే 80 మంది విద్యార్థుల చేరిక**
**'ప్రైవేట్ బడులకు పోటీగా ప్రభుత్వ పాఠశాల**
**రేణుక వెంకట్ సంకల్పం**



**ధర్మసాగర్/హనుమకొండ బ్యూరో, జూన్ 11 (జర్నలిస్ట్ వార్త):** ఒకప్పుడు 250 మందికి పైగా విద్యార్థులతో సందడిగా కళకళలాడిన పాఠశాల.. ఉదయం గంట మోగగానే పిల్లల కేరింతలతో మారుమోగిన ప్రాంగణం.. నేడు విద్యార్థుల కొరతతో వెలవెలబోయి మూతపడే అంచుకు చేరింది. ఇది హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం ప్రభుత్వ పాఠశాల పరిస్థితి. అయితే ఈ పరిస్థితిని చూసి చేతులు ముడుచుకుని కూర్చోకుండా, పాఠశాలను కాపాడుకోవడం గ్రామ సమాజ బాధ్యతగా భావించిన గ్రామ సర్పంచ్ గుంటుపల్లి రేణుక వెంకట్ ముందుకొచ్చారు. ప్రభుత్వ పాఠశాల బలపడితేనే గ్రామ భవిష్యత్తు బలపడుతుందనే నమ్మకంతో ఆమె చేపట్టిన కార్యక్రమాలు ప్రస్తుతం గ్రామంలో చర్చనీయాంశంగా మారాయి.

**విద్యార్థుల కొరతతో సంక్షోభంలో బడి**
ప్రభుత్వ పాఠశాలలపై ఒకప్పుడు ఉన్న విశ్వాసం క్రమంగా తగ్గిపోవడం, ప్రైవేట్ పాఠశాలలపై మోజు పెరగడం, ఇంగ్లీష్ మీడియం పేరుతో తల్లిదండ్రులు పట్టణాలకు మొగ్గుచూపడం వంటి కారణాలతో ముప్పారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఏటేటా తగ్గుతూ వచ్చింది. ఒక దశలో వందలాది మంది విద్యార్థులతో నిండిపోయిన తరగతి గదులు నేడు ఖాళీగా కనిపించే పరిస్థితి నెలకొంది. ఇదే పరిస్థితి కొనసాగితే పాఠశాల మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని గ్రామ పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**బడిబాటను ఉద్యమంగా మార్చిన సర్పంచ్**
ఈ నేపథ్యంలో సర్పంచ్ రేణుక వెంకట్ బడిబాట కార్యక్రమాన్ని కేవలం ప్రభుత్వ ఆదేశాల అమలుగా కాకుండా గ్రామ స్థాయి ఉద్యమంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. గ్రామంలోని ప్రతి వీధి, ప్రతి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులతో నేరుగా మాట్లాడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న విద్యా ప్రమాణాలు, డిజిటల్ బోధన, మౌలిక వసతులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలపై అవగాహన కల్పిస్తున్నారు.
"మన ఊరిలో ఉన్న ప్రభుత్వ బడిని మనమే కాపాడుకోకపోతే మరెవరు కాపాడతారు?" అంటూ గ్రామస్తులను ప్రశ్నిస్తున్నారు. పిల్లల భవిష్యత్తు కోసం లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ ప్రైవేట్ పాఠశాలలకు పంపడం కంటే, అదే నాణ్యతతో విద్య అందించే ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడం అవసరమని వివరించారు.

**ప్రైవేట్ విద్య పేరుతో కుటుంబాలపై భారం**
ప్రస్తుతం గ్రామీణ కుటుంబాల ఆదాయంలో గణనీయమైన భాగం పిల్లల విద్య కోసం ఖర్చవుతోందని సర్పంచ్ పేర్కొంటున్నారు. ఫీజులు, బస్సు చార్జీలు, పుస్తకాలు, ఇతర ఖర్చుల పేరుతో సాధారణ కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని చెబుతున్నారు. అదే విద్యను ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పొందే అవకాశం ఉన్నప్పుడు, గ్రామ ప్రజలు ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తున్నారు.

**ఫలిస్తున్న ప్రచారం.. పెరుగుతున్న చేరికలు**
సర్పంచ్ చేపట్టిన అవగాహన కార్యక్రమాలకు గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది. తల్లిదండ్రులు సానుకూలంగా స్పందిస్తూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు ముందుకు వస్తున్నారు. ఇప్పటివరకు సుమారు 80 మంది విద్యార్థులు కొత్తగా చేరినట్లు సమాచారం. ఇది పాఠశాల పునరుజ్జీవనానికి తొలి అడుగుగా గ్రామస్తులు భావిస్తున్నారు.

**'మన ఊరు.. మన బడి' నినాదానికి కొత్త అర్థం**
ప్రభుత్వ పాఠశాల కేవలం విద్యా సంస్థ మాత్రమే కాదని, అది గ్రామ భవిష్యత్తును తీర్చిదిద్దే కేంద్రం అని సర్పంచ్




రేణుక వెంకట్ అంటున్నారు. విద్యార్థుల సంఖ్య పెంచడమే కాకుండా పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధి, నాణ్యమైన బోధన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.

**ప్రజల సహకారమే కీలకం**
ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలంటే గ్రామ ప్రజలందరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించడం ద్వారా విద్యా వ్యవస్థ బలోపేతం అవుతుందని, గ్రామంలోనే నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని చెప్పారు.
"ఒకప్పుడు 250 మంది విద్యార్థులతో కళకళలాడిన ఈ బడి మళ్లీ అదే స్థాయికి చేరుకోవాలి. ముప్పారం ప్రభుత్వ పాఠశాలను ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం" అని సర్పంచ్ గుంటిపల్లి రేణుక వెంకట్ స్పష్టం చేశారు.
విద్యార్థుల కేరింతలు వినిపించని పాఠశాలకు మళ్లీ జీవం పోసేందుకు ఒక ప్రజాప్రతినిధి చేస్తున్న ఈ ప్రయత్నం ఫలిస్తే.. ముప్పారం బడి కథ తెలంగాణలోని ఇతర గ్రామాలకు సైతం ఆదర్శంగా నిలిచే అవకాశం ఉందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# అక్రమ కరెంట్ కనెక్షన్లపై ఆరోపణలు

## కాసుల కోసం నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారా?

**తల్లాడ,/ జూన్ 11 (జర్నలిస్ట్ వార్త):**
తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గోపాలపేట రెవెన్యూ పరిధిలో అక్రమ విద్యుత్ కనెక్షన్ల వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అసలు బోరు లేకపోయినా బోరు ఉన్నట్లు చూపించి విద్యుత్ శాఖ ద్వారా ఏకంగా ఎనిమిది విద్యుత్ స్తంభాలు, లైన్లు ఏర్పాటు చేసి కనెక్షన్ మంజూరు చేశారనే ఆరోపణలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి.
ప్రభుత్వ నిబంధనల ప్రకారం వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ మంజూరుకు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి, వాస్తవ పరిస్థితులను నిర్ధారించాల్సి ఉంటుంది. అయితే ఈ వ్యవహారంలో విద్యుత్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లకుండానే కళ్లుమూసుకుని అనుమతులు ఇచ్చారనే విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానికుల ఆరోపణల ప్రకారం, కొంతమంది అధికారులు కాసులకు కక్కుర్తిపడి నిబంధనలను పక్కనపెట్టి దొంగ పర్మిషన్లు సృష్టించి ప్రభుత్వ వ్యవస్థను అపహాస్యం చేస్తున్నారనే అభిప్రాయాలు



వ్యక్తమవుతున్నాయి. వాస్తవానికి లేని బోరును ఉన్నట్లు చూపించి విద్యుత్ కనెక్షన్ పొందడం వెనుక ఎవరి ప్రమేయం ఉందో తేల్చాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో విద్యుత్ శాఖ, రెవెన్యూ శాఖల మధ్య పరస్పర ఆరోపణలు మొదలైనట్లు సమాచారం. తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ఒక శాఖపై మరో శాఖ బురద చల్లుకునే ప్రయత్నం చేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీంతో అసలు బాధ్యులు ఎవరు? అనుమతులు ఎలా మంజూరయ్యాయి? క్షేత్రస్థాయి పరిశీలన జరిగిందా లేదా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే ఇలాంటి అక్రమాలకు బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు వెంటనే విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, అక్రమంగా మంజూరైన కనెక్షన్లపై చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. బోరు లేకుంటే కనెక్షన్ ఎలా వచ్చింది? ఫీల్డ్ పరిశీలన లేకుండా పర్మిషన్లు ఎలా జారీ అయ్యాయి?" అనే ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిగితే మరిన్ని అక్రమాలు బయటపడే అవకాశం ఉందని గ్రామస్థులు చెబుతున్నారు.

# మాదిగ పల్లెల్లో విద్యా చైతన్యం

## వర్గీకరణ ఫలాల సాధనే లక్ష్యం -భువనగిరి జిల్లా ఇన్‌చార్జి బిర్రు మహేందర్ మాదిగ



**భువనగిరి/జూన్ 11 (జర్నలిస్ట్ వార్త):**
ఒకప్పుడు సామాజిక, ఆర్థిక వివక్షకు గురై, కేవలం శ్రమకే పరిమితమైన మాదిగ సమాజంలో నేడు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో చెప్పుకోదగ్గ మార్పు కనిపిస్తోందని ఎమ్మార్పీఎస్, ఎమ్ఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్‌చార్జి బిర్రు మహేందర్ మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు. మూడు దశాబ్దాల సుదీర్ఘ పోరాట ఫలితంగా లభించిన ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకోవడం ద్వారానే ఈ సమాజం మరింత ముందుకు సాగగలదని ఆయన పేర్కొన్నారు. సాధించుకున్న హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి తరం యువతపై ఎంతైనా ఉందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని మాదిగ పల్లెల్లో విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలపై విస్తృత చైతన్య సదస్సులు నిర్వహించాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని వివరించారు. ప్రభుత్వాలు ఈ దిశగా ఆశించిన స్థాయిలో చర్యలు



తీసుకోకపోవడంతో, గో టు విలేజ్ అనే నినాదంతో ఎమ్మార్పీఎస్ శ్రేణులు గ్రామీణ ప్రాంతాల్లో చైతన్య యాత్రలు సాగిస్తున్నట్లు తెలిపారు. పల్లెల్లో ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదనే సంకల్పంతో డ్రాప్ అవుట్ లేని సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్నామన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ వంటి మహనీయుల ఆశయాల సాధనకు చదువే ఏకైక మార్గమని స్పష్టం చేశారు. అమరవీరుల త్యాగాల సాక్షిగా సాధించుకున్న వర్గీకరణ ఫలితాలు నిర్వీర్యం కాకుండా ఉండాలంటే. యువతీ యువకులు అత్యున్నత చదువులు చదివి, ఉద్యోగాల్లో తమ వాటాను దక్కించుకోవాలని పిలుపునిచ్చారు. చదువే మార్గం, చదువే జీవం, చదువే లక్ష్యంగా నవ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలన్నారు.

# ఐఎఫ్ టీయు ఆధ్వర్యంలో నేడు బయ్యారంలో భారీ ప్రదర్శన..!

**-కార్మికుల వేతనాలు పెంచేంతవరకు ఉద్యమం ఆగదు..! -తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్ పిలుపు !**

**బయ్యారం/,జూన్ 11.(జర్నలిస్ట్ వార్త)**
బయ్యారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో గల పెంకు ఫ్యాక్టరీల యజమానులు ఆ ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న కార్మికులను శ్రమ దోపిడీ చేస్తూ పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదని ఆరోపిస్తున్నారు.
గురువారం మహబూబాబాద్ మండల కేంద్రంలో గల న్యూ డెమోక్రసీ కార్యాలయంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్ మాట్లాడుతూ జిల్లాలో గల పెంకు ఫ్యాక్టరీల యజమానులు వారి వారి ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న కార్మికులను నిజంగానే శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆవేదన చెందారు.పనిముట్ల యంత్రాలు వచ్చిన నుండి కార్మికులకు పని దొరకడం లేదని అది ఆసరా చేసుకున్న బడ వ్యాపారస్తులు పూర్తి నిరుపేద కుటుంబాలకు చెందిన వారిని వెతుక్కోచుకొని వారికి పని కల్పిస్తామని మాయ మాటలు చెప్పి పనిలో పెట్టుకొని వారి చేత



రాత్రింబవళ్లు వెట్టి సాకిరి చేయించుకొని వారికి సరిపడా వేతనం ఇవ్వకుండా శ్రమ దోపిడీ చేస్తున్నారని అన్నారు.సాక్షాత్తు మహబూబాబాద్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గల పెంకు ఫ్యాక్టరీల యజమానులు మాత్రం నిజంగా వారి ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న కార్మికులను పీక్కు తింటున్నారు అన్నారు.పెంకు ఫ్యాక్టరీల కార్మికుల చేత బయ్యారం మండలం కేంద్రం ఐఎఫ్టియు ఆధ్వర్యంలో నిర్వహించే భారీ ప్రదర్శనకు 12 జూన్ 2026 రోజున కార్మికులు పెద్ద ఎత్తున హాజరై ప్రదర్శనను విజయవంతం చేయాలని అన్నారు.నేడు తమ పార్టీ ఆధ్వర్యంలో తీసుకోబోయే నిర్ణయాలతో ప్రభుత్వం కార్మికులకు శ్రమకు తగ్గ వేతనంతో పాటు న్యాయం కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్ ఆయా ఫ్యాక్టరీలలో ఉన్న కార్మికులను ఆహ్వానిస్తూ పిలుపునిస్తున్నామన్నారు.

# వెంకట్‌నారాయణ చిత్రపటానికి మార్నేని నివాళి



**ఐనవోలు/జూన్ 11 (జర్నలిస్ట్ వార్త):**మండల కేంద్రానికి చెందిన బొల్లపెల్లి సురేష్, రాజేష్ ల తండ్రి వెంకట్‌నారాయణ దశదిన కర్మ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన వెంకట్‌నారాయణ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శోకసంతప్త కుటుంబ సభ్యులను పరామర్శించి, తన గాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ చందర్ రావు, గ్రామ ఉప సర్పంచ్ బరిగెల భాస్కర్, వాకిటి చందర్ రెడ్డి, కొత్తూరి సునీల్, సంపత్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్, రాజు, సతీష్ తదితరులు పాల్గొని మృతునికి శ్రద్ధాంజలి ఘటించారు.

# ప్రజల అవసరాలకు అనుగుణంగా బస్ స్టేషన్ అభివృద్ధి

## ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి




**భీమదేవరపల్లి/జూన్11 (జర్నలిస్ట్ వార్త):**
భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ ఆర్టీసీ బస్ స్టేషన్‌ను ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా బస్ స్టేషన్‌లోని వసతులు, ప్రయాణికులకు అందుతున్న సేవలను పరిశీలించి అక్కడి పరిస్థితులపై ఆరా తీశారు. బస్ స్టేషన్‌ను మరింత అభివృద్ధి చేసి ప్రయాణికులకు



మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ముల్కనూర్ బస్ స్టేషన్ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా రవాణా సేవలను మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో సమావేశమైన నాగిరెడ్డి బస్ స్టేషన్ అభివృద్ధికి సంబంధించిన సూచనలు, సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రవాణా సేవలు అందించడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ గ్రామ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి, మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ చిటుకూరి అనిల్, గనవేన కొమురయ్య, చిటుకూరి నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# గీసుకొండలో భూవివాదం అన్నపై తమ్ముడి దాడి

**గీసుకొండ/జూన్ 11 (జర్నలిస్ట్ వార్త):**
మండలంలోని దస్రు తండా (మంగళ్ తండా) గ్రామ శివారులో భూవివాదం నేపథ్యంలో అన్నపై తమ్ముడు దాడికి తెగబడినట్లు గీసుకొండ సీఐ డి. విశ్వేశ్వర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం. బాధితుడు కేలోత్ శంకర్‌కు సర్వే నంబర్ 549/ఊ1 లో 2 ఎకరాల 35 గుంటల పట్టా భూమి ఉంది. ఈ భూమిపై గత కొంతకాలంగా అతని తమ్ముడు కేలోతు రవి (38) గొడవకు దిగుతున్నాడు.ఈ క్రమంలో బుధవారం సాయంత్రం రవి సదరు భూమిలోకి ట్రాక్టర్‌తో అక్రమంగా చొరబడి దున్నడం ప్రారంభించాడు. దీనిని గమనించి అడ్డుకోవడానికి వెళ్లిన శంకర్‌పై రవి తీవ్ర పదజాలంతో దూషిస్తూ దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిని శంకర్ తన మొబైల్ ఫోన్‌లో రికార్డ్ చేయడానికి ప్రయత్నించగా రవి ఆ ఫోన్‌ను లాక్కొని బండకేసి కొట్టి పాడుచేశాడు. అనంతరం శంకర్‌ను గట్టిగా నెట్టివేయడంతో పక్కనే ఉన్న బండపై పడి తలకు తీవ్ర గాయమై రక్తస్రావమైంది. స్థానికులు గమనించి 108 అంబులెన్స్ ద్వారా ఆయన్ను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు నిందితుడు రవిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

# నెక్కొండ సెర్ప్ సిసి మోహన్ బాబు అకాల మృతి

## కన్నీటి వీడ్కోలు పలికిన ఉద్యోగులు

**సంగెం/జూన్ 11 (జర్నలిస్ట్ వార్త):**
నెక్కొండ మండలంలో సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గా విధులు నిర్వహిస్తున్న మేదరి మోహన్ బాబు అనారోగ్యంతో బుధవారం రాత్రి చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయన మృతి పట్ల సెర్ప్ ఉద్యోగ లోకం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. ఈ విషయం తెలుసుకున్న డిఆర్‌డిఓ నాగ పద్మజ, అడిషనల్ డిఆర్‌డిఓ రేణుకాదేవి, జిల్లా సమైక్య ప్రతినిధులు రజిత, ఉమా, స్వప్న తదితరులు సంగెంలోని మోహన్ బాబు స్వగ్రామానికి చేరుకున్నారు.
ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శోకసప్తప్త కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రభుత్వం తరపున దహన సంస్కారాల నిమిత్తం 30 వేల తక్షణ సహాయాన్ని అందజేశారు. మృతుడు గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని





వర్ధన్నపేట, ఆత్మకూర్, జఫర్గడ్, ఐనవోలు మండలాల్లో పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.
ఆయన అంతిమయాత్రలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న సెర్ప్ ఉద్యోగులు, డిపిఎంలు దాసు, రేవతి, శంకర్, ఏపీఎంలు రాజ్‌కుమార్, ఈశ్వర్, తిలక్, సురేష్, రమాదేవి, సంక్షేమ సంఘ నాయకులు రాజీరు, కిరణ్, శ్రీనివాస్, సుధాకర్, రవి, శోభ, విఓఏలు పెద్ద సంఖ్యలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.



# ఆదరణ కరువై.. ఆశ్రమాల వైపు

## మారుతున్న కుటుంబ వ్యవస్థలో వృద్ధాప్యం

**హన్మకొండ/ జూన్ 11 (జర్నలిస్ట్ వార్త):**
ఆధునిక సమాజంలో సాంప్రదాయ ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నమై, వ్యష్టి కుటుంబాలు పెరిగిపోతుండటంతో వృద్ధుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. ఒకప్పుడు ఇల్లే దేవాలయంగా, మనవలు, మనవరాళ్లతో కోలాహలంగా గడిపిన వృద్ధాప్యం. నేడు నాలుగు గోడల మధ్య ఒంటరితనంతో కొట్టుమిట్టాడుతోంది. ఫలితంగా తెలుగు రాష్ట్రాల్లో, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో వృద్ధాశ్రమాల సంఖ్య నానాటికీ పెరిగిపోతుండటం సామాజిక మార్పునకు అద్దం పడుతోంది. పారిశ్రామికీకరణ, వేగవంతమైన పట్టణీకరణ వల్ల ఉపాధి, ఉన్నత విద్యల కోసం యువత మెట్రో నగరాలకో, విదేశాలకో తరలివెళు ఒడటంతో స్వగ్రామాల్లోని తల్లిదండ్రులు ఒంటరివారవుతున్నారు.
వైద్య విజ్ఞానం సాధించిన ప్రగతి వల్ల మనుషుల సగటు ఆయుర్దాయం పెరిగినప్పటికీ, వృద్ధాప్యంలో వచ్చే దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలకు నిరంతర పర్యవేక్షణ, మెరుగైన సంరక్షణ



అవసరమవుతున్నాయి. ఉద్యోగ రీత్యా భార్యాభర్తలిద్దరూ సంపాదనలో పడటం, పిల్లల చదువుల ఒత్తిడి వల్ల ఇంట్లోని పెద్దవారికి సమయం కేటాయించలేకపోతున్నారు. దీంతో శారీరకంగా, మానసికంగా బలహీనపడిన వృద్ధులు దైనందిన అవసరాల కోసం ఇతరులపై ఆధారపడాల్సి వస్తోంది. ఈ క్రమంలో ఇంట్లో సరైన ఆదరణ, సామాజిక మద్దతు కరువైనప్పుడు సురక్షితమైన వాతావరణం కోసం వారు వృద్ధాశ్రమాల వైపు అడుగులు వేయక తప్పడం లేదు.
ప్రస్తుత రోజుల్లో వృద్ధాశ్రమాలు కేవలం అనాథలకే కాకుండా, ఆర్థిక వనరులు ఉండి కూడా సంరక్షించేవారు లేని నగరాల పెద్దలకు ప్రత్యామ్నాయ వేదికలుగా మారుతున్నాయి. వృద్ధాశ్రమాలు ఉచితంగానో, సదుపాయాల కొద్దీ రుసుములతోనో వారికి అవసరమైన వైద్య సేవలు, సకాలంలో పౌష్టికాహారం, తోటివారితో పంచుకునే సామాజిక జీవనాన్ని అందిస్తున్నాయి. అయితే, ఎన్ని సౌకర్యాలు ఉన్నా కన్నపిల్లల అనురాగానికి, సొంత ఇంటి మమకారానికి ఇవి ప్రత్యామ్నాయం కాలేవు. వృద్ధులను భారం గా కాకుండా బాధ్యతగా భావించి, వృద్ధాప్యంలో వారికి అవసరమైన నైతిక, సామాజిక భద్రతను కల్పించాల్సిన బాధ్యత ప్రతి కుటుంబంపై, సమాజంపై ఎంతైనా ఉంది.



సీనియర్ జర్నలిస్ట్ బిర్రు కరుణాకర్
సెల్ నంబర్ 9701249103

# లక్షలాది మంది జీవితాలతో ఆడుకున్నారు..

## డీఎస్సీ స్కామ్‌పై సీబీఐ దర్యాప్తు జరిపించాలి: వైఎస్ జగన్

**జూన్ 11 (జర్నలిస్ట్ వార్త):**
ఏపీ మెగా డీఎస్సీ పరీక్ష, నియామకాల ప్రక్రియలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని, దీనిపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)తో విచారణ జరిపించాలని వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ డిమాండ్ చేశారు. నేడు ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, డీఎస్సీకి సంబంధించి వెలుగులోకి వస్తున్న వాస్తవాలు అత్యంత దిగ్భ్రాంతికరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం కుంభకోణాలతో లక్షలాది మంది అభ్యర్థుల నమ్మకాన్ని వమ్ము చేసిందని, ప్రతిభావంతులైన నిరుద్యోగుల జీవితాలను తీవ్రంగా దెబ్బతీసిందని జగన్ ఆరోపించారు. ఇంతటి దారుణమైన నియామక ప్రక్రియను ఎక్కడా చూడలేదని అన్నారు. “అబద్ధాలు, మోసం, దగా, వెన్నుపోటు, కుంభకోణాలకు చొక్కా, ప్యాంటు వేస్తే అది చంద్రబాబు అవుతారు“ అని ఆయన విమర్శించారు. లక్షలాది మంది యువత ఆశలు,



భవిష్యత్తు ముడిపడి ఉన్న డీఎస్సీ వంటి ప్రక్రియలో కూడా అవినీతి, అక్రమాలకు పాల్పడటం అత్యంత దారుణమని అన్నారు.

**‘మేమూ బొద్దింకలమే.. జనరేషన్ జెడ్ చూస్తోంది’**
ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను జనరేషన్ జెడ్ (+వఅ ) గమనిస్తోందని చంద్రబాబు గుర్తుంచుకోవాలని జగన్ హెచ్చరించారు. “చంద్రబాబూ గుర్తుంచుకో, ఇది జెన్ జెడ్. జెన్ ఆల్ఫా కూడా వస్తోంది. తప్పులు ఒప్పుకోకుండా ఇబ్బంది పెడితే బొద్దింకలు తిరగబడతాయి“ అని వ్యాఖ్యానించారు. నీట్ పేపర్ లీక్ తర్వాత ఆన్‌లైన్‌లో మొదలైన ‘జనతా కాక్రోచ్ పార్టీ’ ఉద్యమం గురించి ప్రస్తావించగా, “ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మేం కూడా బొద్దింకలమే. యువతకు అన్యాయం జరిగితే వారు ఇలాంటి మార్గాలనే ఎంచుకుంటారు“ అని జగన్ పేర్కొన్నారు.

**అక్రమాలపై జగన్ వివరణ**
డీఎస్సీ అక్రమాలపై జగన్ వివరంగా మాట్లాడుతూ.. 1995 నుంచి చంద్రబాబు పాలన లీకులు, అవినీతితోనే నిండిపోయిందన్నారు. ఈసారి డీఎస్సీ కన్వీనర్‌ను పక్కనపెట్టి, ప్రశ్నపత్రం రూపకల్పన, పరీక్షల నిర్వహణ బాధ్యతలను ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్‌కు అప్పగించారని, ఒకే అధికారి చేతిలో కీలక అధికారాలు కేంద్రీకరించి పారదర్శకతను దెబ్బతీశారని ఆరోపించారు. ప్రశ్నపత్రం ఎంతమంది చేతుల్లోకి వెళ్లింది, ఎంత డబ్బు చేతులు మారింది అనే విషయాలు థర్డ్ పార్టీ ఏజెన్సీ విచారణలోనే తేలుతాయన్నారు.

# కవిత టిఆర్ఎస్ పార్టీకి చిక్కులు

## పార్టీ గుర్తింపుపై ఇసికి అభ్యంతరాలు

**న్యూఢిల్లీ,జూన్ 11 (జర్నలిస్ట్ వార్త):**
ఎమ్మెల్సీ కవిత కొత్త రాజకీయ పార్టీ పేరు చుట్టూ ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. 'తెలంగాణ రక్షణ సేన' టిఆర్ఎస్ పార్టీకి ఊహించని అడ్డంకులు ఎదురవు తున్నాయి. ఈ పేరుపై ఇప్పటికే పలు అభ్యంతరాలు కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి వెళ్లడంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. కవిత పార్టీ ప్రకటనకు ముందే మహారాష్ట్రలోని సోలాపూర్ కేంద్రంగా పనిచేస్తున్న 'తెలంగాణ రాష్ట్రసామాజిక సేన' కూడా 'టీఆర్ఎస్' అనే పేరు తమ పార్టీకి కేటాయించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించినట్లు సమాచారం. సోలాపూర్‌కు చెందిన దయానంద్ మహాదేవ్ మామ్‌డ్యాల్ ఈ మేరకు కవిత పార్టీ ప్రకటనకు ఒక రోజు ముందే ఈసీఐకి దరఖాస్తు చేసినట్లు తెలుస్తోంది. ఇక కవిత పార్టీ పేరుపై భారత్ రాష్ట్ర సమితి కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 14 ఏళ్ల తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో 'టిఆర్ఎస్ అనే పేరు తెలంగాణ ప్రజల భావోద్వేగాలతో ముడిపడి ఉందని, ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు బీఆర్ఎస్‌ను 'టీఆర్ఎస్'గానే గుర్తిస్తున్నారని పేర్కొంటూ ఆ పేరును ఇతరులకు కేటాయించవద్దని ఈసీఐకి అధికారిక ఫిర్యాదు చేసింది. అంతేకాకుండా, కవిత పత్రికల్లో ఇచ్చిన ప్రకటనపై కూడా పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. టిఆర్ఎస్ పేరును కేటాయించడంపై దాదాపు 600 నుంచి 700 వరకు ప్రజా అభ్యంతరాలు ఎన్నికల సంఘానికి అందినట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద ఇప్పటికే '-ుఖా' పేరుతో నమోదైన మరికొన్ని రాజకీయ పార్టీలు కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. 'తెలంగాణ రాజ్య సమితి' పేరుతో నమోదైన మరో రాజకీయ పార్టీ కూడా టిఆర్ఎస్ పేరును ఉపయోగించడాన్ని వ్యతిరేకిస్తూ ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. ఈ వివాదంపై వివరణ ఇచ్చేందుకు కవిత ప్రతినిధుల బృందం కూడా ఎన్నికల సంఘాన్ని కలిసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.